క్లుప్తంగా

నేడు ఆందోళన

కడప వైఎస్సార్ సర్కిల్: రాజ్యాంగ విరుద్ధ వక్ఫ్ సవరణ చట్టాన్ని అమలు చేయడాన్ని వ్యతిరేకిస్తూ శనివారం సీపీఐ చేపడుతున్న దేశవ్యాప్త ఆందోళనను జయప్రదం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిపక్షాలు సూచించిన సవరణలను పరిగణనలోకి తీసుకోకుండా వివాదాస్పద చట్టాన్ని అర్ధరాత్రి సమయంలో మోదీ ప్రభుత్వం ఆమోదింపజేయించిందని, ఇది ఎంత మాత్రం తగదన్నారు. మైనారిటీ లు ముఖ్యంగా ముస్లింలను లక్ష్యంగా చేసు కున్న బీజేపీ దేశాన్ని మతం పేరిట విభజించేందుకు స్పష్టమైన ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం వి సుబ్బారెడ్డి కేసీ బాదుల్లా, వెంకట్రాముడు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

కడప ఎడ్యుకేషన్: పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయదలచిన విద్యార్థులకు కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాలలో ఇస్తున్న ఉచిత శిక్షణను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కడప ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదవ తరగతి పరీక్ష రాసిన వారు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాయడానికి అర్హులని తెలిపారు. ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెల 15వ తేదీలోపు పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి విద్యార్థులకు ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ తరుపున సహకారం అందిస్తామని తెలిపారు. పరీక్ష రాసే విద్యార్థిని విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. ఈ శిక్షణా తరగతులు ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఉంటుందని తెలిపారు. ఉచిత శిక్షణతోపాటు శిక్షణకు అవసరమైన స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా ఇవ్వనున్నట్లు ప్రిన్సిపాల్ సీహెచ్ జ్యోతి తెలిపారు.

విద్యార్థుల అభ్యున్నతే మన లక్ష్యం కావాలి

కడప ఎడ్యుకేషన్: విద్యార్థుల అభ్యున్నతే లక్ష్యంగా మనమంతా పనిచేయాలని యోగి వేమన విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు ఆకాంక్షించారు. వైవీయూలోని శాఖల వారీగా సమీక్షను రెండో విడత చివరి రోజైన శుక్రవారం కొనసాగించారు. జియాలజీ, బయో టెక్నాలజీ అండ్ బయో ఇన్ఫర్మేటిక్స్, మెటీరియల్ సైన్స్ అండ్ నానో టెక్నాలజీ, ఫిజికల్ ఎడ్యుకేషన్ డిపార్ట్‌మెంట్లను ఆయన సందర్శించారు. ఆయా శాఖల విభాగాధిపతులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారి విభాగాల అభివృద్ధి గురించి ఉపకులపతి ముందు వివరించారు. వ్యాయామ విద్య విభాగంలో జిమ్, విద్యార్థులు అందుకున్న బంగారు పతకాలు పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడారు. ఉపకులపతి వెంట ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి ఉన్నారు.


వైవీయూలో క్యాంపస్ డ్రైవ్



ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థులతో వైవీయూ సిబ్బంది

కడప ఎడ్యుకేషన్: యోగివేమన విశ్వవిద్యాలయం క్యాంపస్ డ్రైవ్‌లో 15 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వైవీయూ ఎంబీఏ శాఖ అధిపతి డాక్టర్ పి. సరిత ఆధ్వర్యంలో రిలయన్స్ రిటైల్ సంస్థ నిర్వహించిన క్యాంపస్ డ్రైవ్ కి స్పందన లభించింది. రాత పరీక్ష, గ్రూప్ డిస్కషన్, ఇంటర్వ్యూల ద్వారా విద్యార్థుల ప్రతిభను గుర్తించి ఉద్యోగాలకు ఎంపిక చేశారు. ఏటా రూ. 2.75 లక్షల వేతనం, పీఎఫ్, హెల్త్ ఇన్సూరెన్స్ వంటి పలు సౌకర్యాలను సంస్థ కల్పిస్తుందని రిలయన్స్ లిమిటెడ్ మేనేజర్ భాను ప్రకాశ్ తెలిపారు. డీన్ వై.సుబ్బరాయుడు, బీవోఎస్ ఛైర్మన్ డా.బి.గంగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రిలయన్స్ లిమిటెడ్ సీనియర్ మేనేజర్ కె. సుమన్, ఎన్. మాధవి ఎంబీఏ సహ ఆచార్యులు డా.వరప్రభాకర్, అధ్యాపకులు పి. రాజశేఖర్, అనిల్ దేవకుమార్, సుధీర్ కుమార్, వెంకట రమణ పాల్గొన్నారు.

వృద్ధులకు అన్నదానం



అన్నదానం నిర్వహిస్తున్న పవన్ భార్గవ్‌రెడ్డి కుటుంబ సభ్యులు

వేంపల్లె : అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. గురువారం కడప అక్కాయపల్లెకు చెందిన వడ్డెమాని పవన్ భార్గవ్‌రెడ్డి 27వ జయంతి సందర్భంగా తల్లిదండ్రులు వి.లక్ష్మీదేవి, కాంట్రాక్టర్ వడ్డెమాని రామలింగారెడ్డిలతోపాటు కుటుంబ సభ్యులు చింతకొమ్మదిన్నెలోని గంగమ్మ తోపులోని ఆంజనేయస్వామి ఆలయం, వేంపల్లె రాజీవ్ కాలనీలోని అమ్మ అనాథ వృద్ధా శ్రమం, కడప అజాద్ నగర్‌లోని బృంద వృద్ధా శ్రమం, ఇందిరానగర్ లోని పద్మావతి వెంకటేశ్వర వృద్ధాశ్రమాల్లో అన్నదానం, పండ్లు పంపిణీ చేశారు.

ఆదర్శప్రాయుడు జ్యోతిరావు పూలే



కడప ఎడ్యుకేషన్: జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న వీసీ అల్లం శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ రఘునాథరెడ్డి తదితరులు



కడప సెవెన్‌రోడ్స్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న అవ్వారు మల్లికార్జున



కడప ఎడ్యుకేషన్: మాట్లాడుతున్న ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ రవీంద్రనాథ్



కడప వైఎస్సార్ సర్కిల్: పూలే విగ్రహానికి పూలమాల వేస్తున్న ఆర్‌సీపీ నాయకులు

కడప ఎడ్యుకేషన్: మనిషిని మనిషిగా గుర్తించే సమాజం కోసం జీవితాన్ని త్యాగం చేసిన ఆధునిక సమాజ రూపకర్త మహాత్మా జ్యోతిరావు పూలే అని యోగివేమన విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అల్లం శ్రీనివాసరావు అన్నారు. పూలే 199 జయంతి ఉత్సవాలు శుక్రవారం వైవీయూ పరిపాలన భవనంలో ఓబీసీ సెల్ అధ్యక్షులు ఆచార్య కేఎస్వీ కృష్ణారావు అధ్యక్షతన నిర్వహించారు. వీసీ ఆచార్య అల్లం శ్రీనివాసరావు, ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ్ రెడ్డి, కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ, సిబ్బందితో కలిసి పూలే చిత్ర పటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడుతూ 1874 లోనే బాలిక విద్య కోసం పాఠశాలలు ఏర్పాటు చేసిన మహాత్మ పూలే ముందుచూపు గల గొప్ప దార్శనికుడని అన్నారు. కుల సచివులు ఆచార్య పుత్తా పద్మ , ప్రధాన ఆచార్యులు ఎస్. రఘునాథ రెడ్డి , అకడమిక్ డీన్ ఆచార్య ఏజీ దాము, హ్యుమానిటీస్ డీన్ ఆచార్య కె. గంగయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ సభ్యులు డాక్టర్ జి పార్వతి, డాక్టర్ బి గంగయ్య, సరళ, అధ్యాపకులు, విద్యార్థులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

కడప వైఎస్సార్ సర్కిల్: మహాత్మా జ్యోతిరావు పూలే భారతదేశంలో మొదటి సామాజిక విప్లవకారుడని, దేశంలో అంటరానితనానికి సామాజిక వివక్షతకు వ్యతిరేకంగా పోరాటాన్ని ప్రారంభించిన తొలితరం పోరాటయోధుడని రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం పాత బస్టాండ్ లోని పూలే విగ్రహానికి ఆయన పూలమాలవేసి నివాళులర్పించారు. ఆయన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆర్‌సీపీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు మడగలం ప్రసాద్, దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు వెంకటేష్, నగర నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామాజిక విప్లవ యోధుడు పూలే

కడప సెవెన్‌రోడ్స్ : సామాజిక విప్లవయోధుడు మహాత్మా జ్యోతిబా పూలే అని జాతీయ చేతి వృత్తుల ఐక్యవేదిక పార్టీ అధ్యక్షులు అవ్వారు మల్లికార్జున అన్నారు. శుక్రవారం పాత బస్టాండులోని పూలే విగ్రహానికి పూలమాలలు సమర్పించి అనంతరం తమ కార్యాలయంలో జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. అణగారిన, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం పూలే అలుపెరగని పోరాటం చేశారని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జేసీబీపీ నాయకులు జయరాం, మల్లయ్య, నాగేశ్వరరావు, దండు సుబ్బరాయుడు, బీసీ మహా సభ జిల్లా అధ్యక్షులు పీవీ రమణ, నూకల పెంచలయ్య, జనతాదళ్ (ఎస్) రాష్ట్ర అధ్యక్షులు వైఎం ప్రతాప్‌రెడ్డి, ఎమ్మార్పీ అధ్యక్షులు మనోహర్, రాజోలి మల్లికార్జున, అమీన్‌పీరా తదితరులు పాల్గొన్నారు.

దళితమిత్ర సంఘం ఆధ్వర్యంలో..

ఏపీ దళితమిత్ర సంఘం ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. పాత బస్టాండులోని ఆయన విగ్రహానికి పూలమాలలు సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో దళిత మిత్ర సంఘ వ్యవస్థాపక అధ్యక్షులు కైపు రామాంజనేయులు, జిల్లా కో కన్వీనర్ సి.బాబు, కొమ్ము శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌సీపీ ఆధ్వర్యంలో ..

రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పూలే జయంతిని నిర్వహించారు. ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి , నాయకులు ఎం.ప్రసాద్, వెంకటేశ్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: సమాజంలో కుల వివక్షను రూపుమాపడానికి మహాత్మా జ్యోతి రావు పూలే కృషి అభినందనీయం అని ప్రభుత్వ పురుషుల కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ అన్నారు. కడపలోని ప్రభుత్వ పురుషుల కళాశాల (స్వయంప్రతిపత్తి)లో శుక్రవారం పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి. రవీంద్రనాథ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పూలే గొప్పతనాన్ని వారికి వివరించారు. నేటి యువత ఆయన చూపిన మార్గంలో నడుస్తూ, సమాజంలో సమానత్వం, న్యాయం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ అంకాల నాగరాజు, శివరామకృష్ణ, రమేష్ యాదవ్, అధ్యాపకులు అనిత, సంపత్ కుమార్ రాజు, గోవర్ధన్, సుభానితోపాటు విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతిరావు పూలే గొప్ప సంస్కర్త



పూలే విగ్రహం వద్ద నివాళి అర్పిస్తున్న వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్‌బాబు తదితరులు

కడప కార్పొరేషన్: మహాత్మా జ్యోతిరావు పూలే గొప్ప సంఘ సంస్కర్త అని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పి. రవీంద్రనాథ్‌రెడ్డి, మాజీ డిప్యూటీ సీఎం అంజద్‌బాషా, మేయర్ సురేష్ బాబు, ఎమ్మెల్సీ ఎంవీ రామచంద్రారెడ్డిలు అన్నారు. శుక్రవారం మహాత్మా పూలే జయంతి సందర్భంగా పాతబస్టాండులోని ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మ జ్యోతి రావు పూలే బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతర పోరాటం చేశారన్నారు. చదువుతోనే అంటరానితనం, అసమానతలు, లింగ వివక్ష నిర్మూలించబడతాయని బలంగా నమ్మి తన సతీమణి సావిత్రీబాయి పూలేను తొలి ఉపాధ్యాయురాలిని చేశారన్నారు. మహాత్మ పూలేను వైఎస్సార్ ఆదర్శంగా తీసుకొని పాలన సాగించారని గుర్తు చేశారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత బీసీలకు పెద్దపీట వేసి, బీసీలంటే బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదు బ్యాక్ బోన్ క్లాస్ అని అన్ని రంగాల్లో వారికి ఉన్నత అవకాశాలు కల్పించారని గుర్తు చేశారు. అనంతరం వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్. శివరామ్ మాట్లాడుతూ మహాత్మా పూలే అడుగుజాడల్లో వైఎస్ జగన్ పాలన సాగిందన్నారు. ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ తరుపున బీసీలకు వంద సీట్లు ఇచ్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమాల్లో ఆర్టీసీ జోనల్ మాజీ ఛైర్మెన్ రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ బీసీ విభాగం నగర అధ్యక్షుడు గంగరాజు, పార్టీ నాయకులు పులి సునీల్, బంగారు నాగయ్య యాదవ్, దాసరి శివప్రసాద్, బీహెచ్ ఇలియాస్, కె. శివయాదవ్, తోటక్రిష్ణ, బసవరాజు, సీహెచ్ వినోద్, వేణు గోపాల్ నాయక్, వెంకటేశ్వర్లు, జాషువా, పి. అంజి, ఏ1 నాగరాజు, ఎస్. బాదుల్లా, త్యాగరాజు, రహీం, సింధేరవి, సింధు, పి. సంపత్, చైతల్య పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలోనే ఆ రెండు బ్రిడ్జిల మంజూరు

- ఇందులో ఎమ్మెల్యే మాధవి, శ్రీనివాసులరెడ్డిల ఘనత ఏముంది
- విలేకరుల సమావేశంలో వైఎస్సార్‌సీపీ నేతలు



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ ఆర్‌టీఐ వింగ్ జిల్లా అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి

కడప కార్పొరేషన్: వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ హయాంలోనే బుగ్గవంకపై రెండు బ్రిడ్జిలు మంజూరయ్యాయని, దానిని ఎమ్మెల్యే మాధవి, టీడీపీ జిల్లా అధ్యక్షుడు ఆర్. శ్రీనివాసులరెడ్డి తమ ఘనతగా చెప్పుకోవడం తగదని వైఎస్సార్‌సీపీ ఆర్‌టీఐ విభాగం జిల్లా అధ్యక్షుడు రామక్రిష్టారెడ్డి, 41వ డివిజన్ ఇన్‌చార్జి రెడ్డి ప్రసాద్ అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 2023 జూన్ 16వతేది కడప నగరానికి ప్రత్యేకంగా రూ.305కోట్లు మంజూరు చేశారని, అందులో బుగ్గవంకపై షామీరియా మసీదు, నాగరాజుపేట వద్ద రెండు బ్రిడ్జిలకు రూ.20కోట్లు మంజూరు చేశారన్నారు. ఈ రెండు బ్రిడ్జిల్లో నాగరాజుపేట బ్రిడ్జి పెడస్టల్ బ్రిడ్జిగాను, షామీరియా బిడ్జి వాహనాలు వెళ్లేందుకు అనువుగా నిర్మించేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారన్నారు. ఆ పనులకు అప్పట్లోనే టెండర్లు పూర్తయి అగ్రిమెంట్ కూడా చేసుకోవడం జరిగిందన్నారు. కాంట్రాక్టర్ తండ్రి చనిపోవడం వల్ల పనులు ఆలస్యం అయ్యాయని, ఈలోపే ఎన్నికలు వచ్చాయన్నారు. అంతే తప్పా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం, పార్టీ నాయకుల నిర్లక్ష్యం ఏమాత్రం లేదన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అదే కాంట్రాక్టర్‌తో పనులు చేయించి ఉంటే ఈపాటికి పనులన్నీ పూర్తయి ఉండేవన్నారు. కానీ వారు ఆ టెండర్లను రద్దు చేయించి 2025 ఏప్రిల్ 7వ తేది అవే బ్రిడ్జిలకు రూ.20కోట్లకే ఇంకో కొత్త జీవో తీసుకొచ్చి...తామే ఆ నిధులను తెచ్చినట్లు చెప్పుకోవడం విచిత్రంగా ఉందన్నారు. అలాగే ఆ రెండు బ్రిడ్జిలను పాదచారులు నడిచేలా పెడస్టల్ బ్రిడ్జిలుగా నిర్మించనున్నట్లు వారు చెబుతున్నారని, షామీరియా మసీదు వద్ద వాహనాలు వెళ్లేందుకు అనువుగా బ్రిడ్జి నిర్మిస్తే స్థానిక ప్రజలకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. రెండూ పెడస్టల్ బ్రిడ్జిలుగా నిర్మించడం వల్ల పెద్దగా ఉపయోగం ఉండదన్నారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు మల్లికార్జున, అజ్మతుల్లా, వైఎస్సార్‌సీపీ నాయకులు బండి ప్రసాద్, బసవరాజు, గంగరాజు, సుబ్బరాయుడు, పవర్ అల్తాఫ్ పాల్గొన్నారు.

ఆసక్తికరంగా రమణీ రామాయణం



రమణీ రామాయణంలోని ఓ దృశ్యం

కడప కల్చరల్ : కడప నగరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీ కోదండరామస్వామి ఆలయంలో వసంత నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం రమణీ రామాయణం నాటికను ప్రదర్శింపజేశారు. ఇందులో పాల్గొన్న వారంతా కేవలం మహిళలే కావడం విశేషం. అందరూ రామాయణంలోని పాత్రధారులే కావడం మరో విశేషం కాగా, నాటికలో ప్రధాన సూత్రధారిగా సంస్కృత పండితులు నాగేంద్రమ్మ వ్యవహరించారు. ఆలయ ధర్మకర్త దేసు వెంకటరెడ్డి పర్యవేక్షణలో 17 మంది మహిళలు రామాయణంలోని పాత్రలుగా నాటకాన్ని నడిపించారు. ఒక్కో పాత్ర తమ ఉనికి, ప్రాధాన్యతను ఆసక్తికరంగా వివరించారు. రామాయణంలో తమకూ భాగం లభించినందుకు వారివారి మనోభావాలను వ్యక్తం చేయడం విశేషం.

ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



గేట్ మీటింగ్‌లో మాట్లాడుతున్న సగినాల శ్రీనివాసులు

కడప కోటిరెడ్డిసర్కిల్ : ఏపీఎస్ ఆర్టీసీలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని ఏపీఎస్ ఆర్టీసీ నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు కోరారు. రాష్ట్రకమిటీ పిలుపు మేరకు కడప డిపోలో రెండవరోజు శుక్రవారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా నాయకులు మాట్లాడుతూ కడప డిపో పరిధిలోని కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కారం కాకపోతే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు పూర్తి స్థాయిలో ఆందోళనలు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ రీజియన్ సంయుక్త కార్యదర్శి కేఎస్ దాస్, డిపో కార్యదర్శి సగినాల శ్రీనివాసులు, వైస్ ప్రెసిడెంట్ ఖాన్, కోశాధికారి టీఎం బాష, అసిస్టెంట్ సెక్రటరీలు మహాలక్ష్మి, రామచంద్ర, లక్ష్మిరెడ్డి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ అభినందనీయం



ఎమ్మెల్యేకు విరాళాల చెక్కును అందజేస్తున్న అధ్యాపకులు, విద్యార్థులు

కడప ఎడ్యుకేషన్: విజయవాడ వరద బాధితల కోసం కడప ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు విరాళాలను సేకరించడం అభినందనీయం అని కడప ఎమ్మెల్యే మాధవిరెడ్డి పేర్కొన్నారు. కడప ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో శుక్రవారం ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఏపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర పథకంలో భాగంగా విద్యార్థులకు ఎమ్మెల్యే మాధవిరెడ్డి పుస్తకాలను అందచేశారు. బాగా చదువుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కళాశాలకు చెందిన విద్యార్థులు ఎన్‌సీసీ ఆధ్వర్యంలో సేకరించిన రూ. 1,48,250 చెక్కును ఆంధ్రప్రదేశ్ సీఎం రిలీఫ్ ఫండ్‌కు కళాశాల విద్యార్థులతో కలిసి అధ్యాపకులు ఎమ్మెల్యేకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సూర్యారావు, ఎన్ఎస్ఎస్ అధికారి షకీల పాల్గొన్నారు.

ప్రారంభమైన బ్రహ్మోత్సవాలు



విద్యుత్ దీపాలంకరణలో ముక్తి రామలింగేశ్వర స్వామి ఆలయం (ఇన్‌సెట్) ప్రత్యేక అలంకరణలో సైకత లింగం

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక రామేశ్వరంలోని ముక్తిరామలింగేశ్వరస్వామి ఆలయంలో శుక్రవారం ఘనంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం సైకత లింగానికి, రాజరాజేశ్వరి అమ్మవారికి, చండీ మాతకు విశేష అభిషేకాలు, అర్చనలు, పూజలు నిర్వహించారు. కలశస్థాపన, గణపతి పూజ, సాయంత్రం ధ్వజారోహణం, రాత్రి ఎదుర్కోళ్ల ఉత్సవం వైభవంగా జరిగింది. కార్యక్రమం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. శనివారం సాయంత్రం గంగారాజరాజేశ్వరి సమేత ముక్తిరామలింగేశ్వరస్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈఓ శ్రీధర్, చైర్మన్ రాజారెడ్డి తెలిపారు. ఈ పూజా కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కమలాపురం : భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి సంక్షేమ ఫలాలు అందేలా చూడాలని ఏఐటీయూసీ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాకే రాధాకృష్ణ తెలిపారు. శుక్రవారం స్థానిక భవన నిర్మాణ కార్మిక శాఖ కార్యాలయం వద్ద ఆయన భవన నిర్మాణ కార్మికులతో కలసి ఆందోళన నిర్వహించారు. అనంతరం అధికారికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన 600 క్లెయిమ్‌లు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని తక్షణం పరిష్కరించాలన్నారు.

వాటితో పాటు ఉన్న సమస్యలను తక్షణం పరిష్కరించి కార్మికులకు సంక్షేమ ఫలాలు అందించాలన్నారు. గతంలో సంక్షేమ బోర్డు నిధులను మళ్లించారని, వాటిని తిరిగి సంక్షేమ బోర్డులో జమచేసి కార్మికులకు మెరుగైన ఫలాలు అందించాలన్నారు. అలాగే ప్రభుత్వ పరంగానే వారికి అవసరమైన పని ముట్లు, యంత్రాలు అందించాలన్నారు. గుర్తింపు కార్డు కలిగి ఉన్న వారి ఇంట్లో మృతి చెందిన వారికి పరిహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు, భవన నిర్మాణ కార్మికులు పాల్గొన్నారు.

ట్రాన్స్ కో నిలయంలో..



ట్రాన్స్ కో నిలయంలో పూలే చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఉద్యోగులు

కడప కార్పొరేషన్: మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని స్థానిక ట్రాన్స్ కో నిలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చీఫ్ ఇంజినీర్ కె. శ్రీనివాసులు హాజరై పూలే చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా పూలే ఆశయాలకు అనుగుణంగా అందరం పనిచేయాలన్నారు. తమ వంతుగా పేదవారికి సాయపడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈలు క్రిష్ణకుమార్, కేఎస్ బాషా,కె. శ్రీనివాసరావు, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు శ్రీరామచంద్రమూర్తి, చంద్రశేఖర్, వెంకటేశ్వర్లు, ఏపీ బీసీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జీకే వీరభద్రయ్య పాల్గొన్నారు.

ఎంబీసీ ఆధ్వర్యంలో ..

మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కడప పాత బస్టాండ్ లో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఎంబీసీ రాష్ట్ర అధ్యక్షులు సుంకేసుల బాదుల్లా మాట్లాడుతూ పూలే మహిళా విద్యను ప్రోత్సహించారని, సతీసహగమనాన్ని అడ్డుకున్న సంస్కర్త అని కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రచార కార్యదర్శి నాగూరు కుళాయిప్ప, న్యాయ సలహాదారులు రామస్వామి, జిల్లా ప్రచార కార్యదర్శి దొమ్మర శ్రీనివాసులు, జిల్లా కార్యదర్శులు నాగరాజు రెడ్డయ్య పాల్గొన్నారు.

పూలే సేవలు మరువలేనివి

కడప రూరల్: జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోవిందు నాగరాజు అన్నారు. పూలే జయంతి సందర్భంగా శుక్రవారం పాత బస్టాండ్ కూడలి వద్ద గల ఆయన విగ్రహాహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బత్తల లింగమూర్తి, బీసీ సంఘాల నేతలు చేలో రవి, కళ్యా సుధాకర్ పాల్గొన్నారు.

కడప ఎడ్యుకేషన్: పూలే కుల వివక్షపై ఎన్నో పోరాటాలు చేసి బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం కృషి చేసిన ఆయన జీవితం ఆదర్శం అని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు ఇలియాస్‌బాష పేర్కొన్నారు. కడప పాత బస్టాండ్‌లో పూలే జయంతిని పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన పూలే విగ్రహ ఆవిష్కరణలో పాల్గొని పూలమాలలతో నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్ చెన్నకేశవ రెడ్డి, నగర అధ్యక్షుడు సాదిక్ అలి, జిల్లా మున్సిపల్ కన్వీనర్ అనిల్ కుమార్, సీనియర్ నాయకులు రమణమూర్తి, రాజగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

- బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అంకన్న అన్నారు. శుక్రవారం కడపలోని పీడీఎస్‌యూ కార్యాలయంలో జ్యోతి రావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పీవైఎన్ జిల్లా నాయకులు సెమీవుల్లా, పిడిఎస్‌యు జిల్లా నాయకులు మహేష్, కమల్‌బాషా, జగదీశ్వరెడ్డి తదితరులు పాల్గొన్నారు.
- ప్రగతిశీల రెవల్యూషనరీ విద్యార్థి యువజన సంఘం(పిఆర్ఎస్‌వైఎఫ్) ఆధ్వర్యంలో రాష్ట్ర కన్వీనర్ కన్నెలూరు శంకర్ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ ఓరుగంటి నాగేంద్రబాబు, జిల్లా నాయకులు లోకేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.
- జెకె జనం కోసం యూత్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు లయన్ పటాన్ ఖాదర్‌బాష ఆధ్వర్యంలో పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు.

జెడ్పీ చైర్మన్‌కు ఘన సత్కారం



జెడ్పీ చైర్మన్ రామ గోవిందరెడ్డిని సన్మానిస్తున్న వెన్నపూస రవీంద్రారెడ్డి

కడప కార్పొరేషన్: ఇటీవల నూతనంగా ఎన్నికైన జడ్పీ చైర్మన్ రామగోవిందు రెడ్డిని వైఎస్సార్‌సీపీ పంచాయితీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస రవీంద్రారెడ్డి కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానికసంస్థలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా ఎదుర్కోడానికి వైఎస్‌ఆర్‌సీపీ సిద్ధంగా ఉంటుందన్నారు. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఉప ఎన్నికలే ఇందుకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఏపీజీబీ తరలింపుపై వినూత్న నిరసన



ఆర్‌సీపీ నాయకులు అతికించిన పోస్టర్లు

కడప సెవెన్‌రోడ్స్: ఏపీజీబీ ప్రధాన కార్యాలయం అమరావతికి తరలింపుపై నిరసనగా శుక్రవారం రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ నాయకులు కడప ఎయిర్ పోర్టు నుంచి ఒంటిమిట్ట వరకు వాల్ పోస్టర్లను అతికించడం ద్వారా నిరసన వ్యక్తం చేశారు. ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి కల్యాణోత్సవానికి ముఖ్యమంత్రి చంద్రబాబు హాజరవుతున్న నేపథ్యంలో వారు ఈ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఏకపక్ష ధోరణితో ఏపీజీబీ ప్రధాన కార్యాలయాన్ని అమరావతికి తరలించడం అన్యాయమని విమర్శించారు. తమ నిరసనను గమనించైనా సీఎం స్పందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.